**మోసపూరిత నేరాల మరియు అవినీతి నివారణ విధానం**

**రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్.డి.టి.)**

**1)లక్ష్యం:**

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్.డి.టి.)లో మోసపూరిత నేరాలు మరియు అవినీతి నివారణ, గుర్తింపు, నివేదన మరియు యాజమాన్యం కోసం. ఉద్యోగులకు, గుత్తేదారులకు, అమ్మకందారులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు, లబ్ధిదారులకు, భాగస్వాములకు, సహకారులకు మరియు సహకరించు అంగాలకు ఒక యంత్రాంగాన్ని రూపొందించడమే దీని ఉద్దేశం. ఈ విధానం ఆర్.డి.టి యొక్క పరస్పర విరుద్ధ ప్రయోజనాల విధానానికి అతీతంగా ఉండదు. దానికి బదులు పరస్పర విరుద్ధ ప్రయోజనాల విధానానికి అనుగుణంగా దీనిని చదివి అన్వయించుకోవాలి.

**2) విధాన పరిధి:**

ఈ విధానం ఆర్.డి.టి. ఉద్యోగులకు, గుత్తేదారులకు, అమ్మకందారులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు, లబ్ధిదారులకు, భాగస్వాములకు, సహకారులకు మరియు సహకార అంగాలకు వర్తిస్తుంది.

**3) నిర్వచనాలు:**

ఈ క్రింద నిర్వచించబడిన పదాలు ఈ పత్రానికి నిర్దిష్టంగా ఉంటాయి:

**అవినీతి:** ఇవ్వబడిన అధికారాన్ని లేదా పదవిని ఇతరత్రా లాభం కోసం దుర్వినియోగ పరచే నిజాయితీ లేని, అనైతికమైన లేదా మోసపూరితమైన చర్య. ఉదాహరణకు లంచం, మూడవ వ్యక్తికి లేదా వ్యక్తులకు ఒక వస్తువును లేదా సేవను అందించడం, కానుకలను ఇచ్చి పుచ్చుకోవడం లేదా వ్యక్తిగత సంబంధాలను వినియోగించి సౌకర్యాలను పొందడం.

**మోసపూరిత నేరం:** అసముచితమైన, లేదా చట్ట విరుద్ధమైన వ్యక్తిగత లేదా ఆర్థిక లాభం పొందే ఉద్దేశంతో నేరపూరిత లేదా తప్పుడు మోసపూరిత చర్య. సాధారణంగా, ధనాన్ని లేదా విలువైన వస్తువులను పొందడం లేదా బాధిత వ్యక్తి న్యాయబద్ధ హక్కును లేదా ప్రయోజనాన్ని పొందకుండా చూడటం ఈ మోసపూరిత నేరపు లక్ష్యం.

**4) విధాన ప్రకటన:**

మోసపూరిత నేరాలను మరియు అవినీతిని నియంత్రించడం, సుపరిపాలనలో మరియు యాజమాన్య ఆచరణలో అంతర్గత భాగమని ఆర్.డి.టి. గుర్తిస్తున్నది. మోసపూరిత నేరాలను మరియు అవినీతిని ప్రభావభరితంగా తప్పక నివారించే నిజాయితీతో మరియు నిబద్ధతతో కూడిన సంస్థాగత సంస్కృతిని ఏర్పరచటానికి ఆర్.డి.టి. మౌలికంగా అంకితమై ఉన్నది.

ఆర్.డి.టి. తన అన్ని కార్యక్రమాలలో నేరపూరిత మోసాలను మరియు అవినీతిని ఏ మాత్రమూ సహించని వైఖరిని అవలంబిస్తున్నది.

ఉద్యోగులందరు, గుత్తేదారులు, అమ్మకందారులు, స్వచ్ఛంద కార్యకర్తలు, లబ్ధిదారులు, భాగస్వాములు, సహకారులు మరియు సహకార అంగాలు మోసపూరిత ఆచరణలను మరియు అవినీతి కార్యకలాపాలను నివేదించే బాధ్యతను కలిగి ఉన్నారు.

**5) అమలు, పరిశీలన మరియు కొనసాగే మెరుగుదల పట్ల బాధ్యత:**

ఈ విధానపు అమలు, పరిశీలన, మూల్యాంకన మరియు కొనసాగే మెరుగుదల విషయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాయకత్వంలోని ఎగ్జిక్యూటివ్ కమిటీ బాధ్యత వహిస్తుంది.

ఆర్.డి.టి అంతటా, ఈ విధానానికి అనుగుణంగాను, నైతిక ప్రవర్తనతోను ఉద్యోగులు నడుచుకునేటట్లు నిరంతరం చూడటానికి అసిస్టెంటు మేనేజర్లు మరియు పై స్థాయి ఉద్యోగులు బాధ్యతను కలిగి ఉన్నారు. మోసపూరిత నేరాలను మరియు అవినీతిని గుర్తించే బాధ్యతను అందరూ కలిగి ఉన్నారు.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ / ప్రోగ్రాం డైరెక్టర్ / ఫైనాన్స్ డైరెక్టర్ మోసపూరిత నేరాలను మరియు అవినీతిని గుర్తించి నివారించేందుకు అంతర్గత నియంత్రణలను ఏర్పాటు చేస్తారు. మోసపూరిత నేరాలను మరియు అవినీతిని నివారించేందుకు ఏర్పాటు చేయబడిన అంతర్గత నియంత్రణలను మూల్యాంకనం చేసే స్వతంత్ర ఆడిట్‌లను జరపటానికి స్వతంత్ర ఆడిటర్లను నియోగించమని, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బోర్డుకు సిఫారసు చేయవచ్చును.

అంతేకాక, అంతర్గత ఆడిట్ జట్టును మరియు వారి కార్యక్రమాన్ని రూపొందించే అధికారాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలిగి ఉంటారు.

**6) వాస్తవమైన / అనుమానితమైన / నిందితమైన మోసపూరిత నేరాల మరియు అవినీతి పనుల గురించి నివేదన మరియు ఆర్.డి.టి. స్పందన:**

వాస్తవమైన / అనుమానితమైన / నిందితమైన మోసపూరిత నేరాల గురించి మరియు అవినీతి పనులను గురించి మొదట ప్రోగ్రాం డైరెక్టర్‌కు నివేదించాలి. ఈ నివేదన వ్రాత పూర్వకంగా లేదా ఈ-మెయిల్ ద్వారా లేదా నోటి మాట ద్వారా చేయవచ్చును.

నివేదిక అందుకున్న ప్రోగ్రాం డైరెక్టర్ దీనిపై విచారణ జరపటానికి ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక కమిటీని నియమిస్తారు. అందులో అపార అనుభవంగల ఫైనాన్స్ మరియు అకౌంట్స్ నేపథ్యంగల సభ్యులు ఒకరు ఉంటారు. ఆరోపణలను సమీక్షించి, నివేదించబడిన మోసపూరిత నేరం మరియు / లేదా అవినీతి పని యొక్క తీవ్రతను పరిగణనలోకి తీసుకొని విచారణ అవసరమా లేదా అన్న విషయంలో ప్రత్యేక కమిటీ ఒక నిర్ణయానికి వచ్చి, దానిని బట్టి అవసరమైన స్పందనను చేపడుతుంది.

విచారణకు తగిన కారణాన్ని కమిటీ కనుగొన్నట్లయితే, పత్రాలను / దస్త్రాలను, ఎలక్ట్రానిక్ మరియు భౌతిక రికార్డులను పరిశీలించడం, నివేదికలో నేరారోపణ చేయబడిన వ్యక్తులతో ఇంటర్వ్యూలు, సాక్షులతో ఇంటర్వ్యూలతో సహా, వారు సముచితమని భావించిన విచారణ పద్ధతులను వినియోగించి ఆరోపించబడిన మోసపూరిత నేరాలు / అవినీతి పనులపై విచారణ జరుపుతారు. చేయబడిన నేరపు సంక్లిష్టతను బట్టి అవసరమని భావిస్తే బయటి సలహాదారులను కమిటీ వినియోగించవచ్చును.

సముచితమైన శిక్షను, సదరు మోసపూరిత నేరం మరియు / లేదా అవినీతి పని ద్వారా నష్టపోయిన ఆస్తుల మరియు డబ్బు రికవరీ ప్రణాళికను సూచిస్తూ కమిటీ హేతుబద్ధమైన కాలంలో తమ విచారణ నివేదికను సమర్పిస్తుంది.

విచారణ జరపబడినా, జరపబడకపోయినా, ఆరోపించబడిన పనుల యొక్క స్వభావానికి మరియు తీవ్రతకు అనుగుణంగా, మోసపూరిత నేరాలకు మరియు అవినీతి పనులకు లేదా వ్యవహారాలకు తమ స్పందన ఉండేటట్లు కమిటీ చూడాలి. ఆరోపణ నిరూపించబడినట్లయితే, సంబంధిత చట్టాలను బట్టి, ఉద్యోగ రద్దుగా, ఉద్యోగ స్థాయి తగ్గింపుగా లేదా క్రిమినల్ కేసులుగా కూడా పరిణమించవచ్చును.